**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**Telangana State Committee**

M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది: 10. 12. 2021

# సింగరేణి కార్మికుల సమ్మెకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు
# బొగ్గుగనుల ప్రయివేటీకరణను కేంద్రం ఉపసంహరించుకోవాలి

సింగరేణి బొగ్గు గనుల ప్రయివేటీకరణను రద్దు చేసి, కార్మికుల సమ్మెను ఉపసంహరింపజేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. సంస్థ పరిరక్షణకోసం కార్మికులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నది.

నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరిస్తూ దేశ స్వావలంబనకు విఘాతం కలిగిస్తున్నది. దీనిలో భాగంగానే ప్రభుత్వరంగంలో నడుస్తున్న సింగరేణి సంస్థను కూడా కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రకు పూనుకున్నది. ప్రస్తుతం 4 బొగ్గు బ్లాకులతో ప్రారంభమయ్యే ప్రయివేటీకరణ భవిష్యత్‌లో సంస్థను పూర్తిగా కార్పోరేట్లకు కట్టబెట్టనుంది. ఇది సంస్థకు మరియు తెలంగాణ రాష్ట్రానికి తీవ్రనష్టం. కార్మికులు రికార్డుస్థాయిలో బొగ్గును ఉత్పత్తి చేసి సింగరేణిని లాభాల బాటలో నడిపిస్తూ, కేటాయించిన రంగాలకు సమర్ధవంతంగా బొగ్గును సరఫరా చేస్తున్నది.

బొగ్గు గనుల ప్రయివేటీకరణను ఉపసంహరించుకోవాలని కార్మికులు ఆందోళనలు చేస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడంతో తప్పని పరిస్థితుల్లో కార్మికులు ఈ నెల 9 నుండి మూడు రోజుల సమ్మెకు కార్మికసంఘాలు పూనుకోవడం అభినందనీయం. సమ్మెలో బీజేపీ అనుబంధ కార్మిక సంస్థ బీఎంఎస్ కూడా పాల్గొన్నదంటే ఈ ప్రయివేటీకరణ ఎంత ప్రమాదకరమో అర్థమవుతున్నది.

ఈ సమ్మె కార్మికుల ఆర్థిక పోరాటం కాదు, సంస్థను రక్షించే పోరాటం. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తమ ఇష్టానుసారం కార్పొరేట్లకు ప్రభుత్వ గనులను దారాదత్తం చేయడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నది. సింగరేణి కార్మికులకు గొప్ప పోరాట వారసత్వమున్నది. ఈ పోరాట వారసత్వంతో ప్రయివేటీకరణ ప్రయత్నాలను త్రిప్పికొట్టాలని కార్మికులకు పిలుపునిస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి